విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 16, మార్చి 2023

స్కీం కార్మికుల వేతనాల పెంపు కోసం బడ్జెట్‌లో నిధులు పెంచాలి

విశాలాంధ్ర - నంద్యాల : స్కీమ్ కార్మికుల వేతనాలు పెంచుట కోసం బడ్జెట్‌లో నిధులు పెంచాలని ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, జిల్లా సమితి సభ్యులు జి.అబ్బాస్ లు అన్నారు. మధ్యాహ్న బోజన వర్కర్స్, స్కూల్ అయాలు, స్వీపర్స్ ను కలిసి విజయవాడకి తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం ధరలకనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఫేస్ యాప్ ను రద్దు చేయాలని, స్కీం కార్మికులందని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు స్కీం వర్కర్లకు అమలుచేయలని, ఆశ అంగన్వాడి మధ్యాహ్నం కార్మికులపై రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని కోరుతూ మార్చి 17న చలో అసెంబ్లీ నిర్వహించే మహా ధర్నా కార్యక్రమాన్ని స్కీం కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్న భోజన పథకం నాయకురాలు వరలక్ష్మి, ధనలక్ష్మి, వేంకటేశ్వరమ్మ, లక్ష్మీదేవి, మాదవి పాల్గొన్నారు.

అవుకు : విజయవాడలో ఈ నెల 17వ తేదీన చేపట్టనున్న స్కీం వర్కర్ల ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీ యూసీ అవుకు మండల అధ్యక్ష, కార్యదర్శులు బాల ఉసేని, నాగాంజ నేయులు పిలుపునిచ్చారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కీం వర్కర్లను చాలా చిన్న చూపు చూస్తున్నదని వారికి కనీస వేతనం 26,000 చేయాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్‌తో పాటు వయోపరిమితిని 62 సంవత్స రాలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాల ఆయాలకు జీవో నెంబర్ 108 ప్రకారం 11,500 జీతం ఇవ్వాలని, ఉన్నత పాఠశాలలో వంద మంది విద్యార్థులకు పైగా ఉంటే మరో ఆయాను ఏర్పాటు చేయాల కోరారు.ధర్నాలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కొలిమిగుండ్ల : స్కిన్ వర్కర్ల సమస్యలపై ఈనెల 17వ తేదీన విజయవాడలో తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి రామకృష్ణ, సీపీఐ నాయకులు సూర్యనారాయణ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ధర్నాకు తరలిరావాలని కరపత్రాలను వారు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం స్కీం వర్కర్లను తక్కువ చూపు చూస్తున్నదని, కనీస వేతనం కూడా అమలు చేయడం లేదని అన్నారు. సమస్యల పరిష్కారానికి ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, ఆయాలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

కుక్క కాటుకు పసి బాలుడు మృతి

▶ వైద్యాధికారుల నిర్లక్ష్యమే అంటున్న కుటుంబీకులు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని చెన్నుని పేటలో నివాసముంటున్న నరసింహ, సులోచన దంపతుల కుమారుడైన హితేష్ 2 సంవత్సరాలు అనే బాలుడు గత 17 రోజుల క్రితం కుక్క కాటుకు గురై కోలుకోలేక బుధవారం మృతి చెందడం జరిగిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు నరసింహ సులోచనల దంపతుల కుమారుడైన హితేష్ అనే బాలుడు గత నెలలో ఇంటి ముందర ఉండగా అదే కాలనీలోని కుక్క గాయపరిచిందన్నారు.ఇది గమనించిన తల్లిదండ్రులు వెంటనే స్థానికంగా ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బాబును తీసుకొని రావడం జరిగింది. అక్కడ ఉన్న సిబ్బంది కుక్కకాటుకు ఇక్కడ వ్యాక్సిన్ లేవు మీరు వెంటనే నంద్యాలకు లేక కర్నూలుకు వెళ్లి చూపించుకోండి అని చెప్పడంతో వెంటనే బాలుడిని నంద్యాలలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తీసుకొని వెళ్ళామన్నారు. కోలుకోలేక బుధవారం బాలుడు మృతి చెందడం జరిగిందని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు కార్చారు. మా బాబు కు సరైన సమయంలో వెంటనే టీకాలు వేసి ఉంటే మా కొడుకు బ్రతికే వాడని అలా కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇవాళ మా కొడుకు చనిపోవడం జరిగిందన్నారు.

దీనిపై స్థానిక వైద్యాధికారి ప్రసాద్‌ను వివరణ కోరగా కుక్క కాటుకు గురైన బాలుడిని హాస్పిటల్ కు తల్లిదండ్రులు తీసుకువచ్చిన రోజు అక్కడ నేను లేను. రెండవ డోసుకు ఆ బాలుడిని చూశాను. చూసి తల్లిదండ్రులకు వివరంగా చెప్పాను. కుక్క దాడిలో బాబు ముఖంపై గాయాలు ఎక్కువగా అయ్యాయని అందుకు వేరే టీకా కోసం నంద్యాలకు వెళ్లి ఉంటారన్నారు.

గ్లోరీ అవార్డు అందుకున్న స్ఫూర్తి సేవా సమితి మధు

విశాలాంధ్ర - డోన్ : ఇంటర్నేషనల్ గ్లోరీ అవార్డు-2023 స్ఫూర్తి సేవా సమితి మధు అందుకున్నారు. మానవ సేవయే మాధవ సేవ అంటూ సామాజిక సేవా రంగంలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డోన్ పట్టణానికి చెందిన స్ఫూర్తి సేవా సమితి సేవలను గుర్తించిన కడపకి చెందిన ప్రముఖ న్యాయవాది, మనం ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు కె. చక్రవర్తి స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆలా మధుకి సేవా రంగంలో అందించే ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ గ్లోరీ అవార్డు-2023ని అందించారు. అన్నదానం, వృద్ధాశ్రమాల్లో గల వృద్ధులకు సేవలు, రక్తదానం చేయడం చేయించడం, అనాథలకు చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి గుర్తుంచిన ఈ అవార్డుకి ఎంపిక చేసిన మనం ఫౌండేషన్ చక్రవర్తికి, సేవా కార్యక్రమాలకు తోడుగా వున్న స్ఫూర్తి సభ్యులకు, సాయం అందిస్తున్న దాతలకు ఆలా మధు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా మధును పలువురు అభినందించారు.

అందరికీ ఉపాధి పనులు కల్పించండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కోరిన వారందరికీ ఉపాధి పని కల్పించాలని కోయిలకుంట్ల ఏపిడి సాంబశివరావు ఆదేశించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో సుబ్బరాజు, తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ తో కలిసి ఉపాధి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ నాటికి లేబర్ బడ్జెట్ 100% పూర్తి చేయాలన్నారు. 85 రోజులు పూర్తి చేసుకున్న ఉపాధి కూలీలను పనులు కల్పించి నూరు రోజులు పూర్తి అయ్యేటట్లు చూడాలని తెలిపారు. హౌసింగ్ ప్లాంటేషన్ అమృత సరోవర్ చెరువుల పనులను ఉపాధి పనుల్లో భాగంగా చేయించాలని తెలిపారు.ఏప్రిల్ ఒకటి నుండి ఆధార్ బేస్డ్ పేమెంట్ కావున కూలీలందరికీ 100% ఆధార్ సీడింగ్ చేయించాలని తెలిపారు. వైయస్సార్ జలకల కింద బోర్ వేయించుకున్న లబ్ధిదారులందరికీ ఫారం పాండ్స్ పై అవగాహన కల్పించి పండ్ల తోటలు పెంచే విధంగా విరివిగా ప్రోత్సహిం చాలని తెలిపారు. సమావేశం లోఅదనపు కార్యక్రమ అధికారి గంగన్న, ఇంజనీరింగ్ కన్సలెంట్ రాజబాబు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర - అవుకు : వెలుగు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వివోఏ (యానిమేటర్స్) లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు మండలాధ్యక్షుడు అల్లిపిర అన్నారు. పట్టణంలోని వెలుగు కార్యాలయం ఎదురుగా బుధవారం వివోఏలు ధర్నా చేపట్టారు. ఏపీఎం గోపాల్‌కు వినతిపత్రాన్ని అందించారు. పాల్గొన్న అల్లిపీరా మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న వివోఏలను మూడు సంవత్సరాల కాలపరిమితిని విధిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవోను రద్దు చేయాలని అన్నారు. 30 సంఘాల కంటే తక్కువ ఉన్న వాళ్లను తొలగిస్తామని, 45 సంవత్సరాలు దాటిన వారు ఉండరాదని నియమాల నిబంధనలతో వివోఏలను తొలగించాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయ త్నాలను విరమించుకోవాలన్నారు. జీతాలు వచ్చినా రాకపోయినా ప్రభుత్వం ఇచ్చే అన్ని కార్యక్రమాలను పని ఒత్తిడితో చేస్తున్న వివోఏలకు తగిన న్యాయం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. శ్రీనివాసరెడ్డి, నాగలక్ష్మి, వివోఏలు పాల్గొన్నారు.

చాగలమర్రికి చేరుకున్న సంగ్రామ యాత్ర



విశాలాంధ్ర - చాగలమర్రి : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్ట భద్రత కల్పించాలంటూ చేపట్టిన మాదిగల సంగ్రామ యాత్ర చాగలమర్రికి చేరుకుంది. మహజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్ ఈ నెల 1న తాడిపత్రి నుంచి ప్రారంభించిన మాదిగల సంగ్రామ యాత్ర బుధవారం చాగలమర్రి కి చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్ మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ పాదయాత్ర చేపట్టామన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయకుంటే తీవ్రంగా ఉద్యమిస్తామ న్నారు. ఏప్రిల్ 3,4 తేదిలలో విజయవాడ,హైదరాబాదు లలోని బిజేపి కార్యాలయాలను ముట్టడించి మహాధర్నా చేస్తామ న్నారు. అనంతరం ఈ యాత్ర కడప జిల్లా లోకి ప్రవేశించింది.కార్యక్రమంలో ఎంఎస్‌పి ఉమ్మడి జిల్లాల కన్వీనర్ ఈశ్వరయ్య మాదిగ,రాష్ట్ర నాయకుడు కత్తి ఓబులేసు, నాయకులు రాజు మాదిగ, నాగేశ్వర రావు,చిన్నమున్నయ్య,కేపి ఓబులేస్, ఎంఆర్‌పిఎస్ నాయకులు గోపాల్,బాలఓబులేసు,గంగరాజు, సంజీవరాయుడు,బేతం రమేష్,ఎంఈఎఫ్ నాయకులు ఘనమద్దిలేటి, తిరుపతయ్య, అంజయ్య, నరసింహ,ప్రకాష్, ఓబులేసు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి రహిత సమాజం అందరి బాధ్యత

విశాలాంధ్ర - అవుకు : ప్రజలు క్షయ వ్యాధి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సచివాలయ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఫర్హాన్ అన్నారు. బుధవారం వెలుగు కార్యాలయంలో క్షయ వ్యాధి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫర్హాన్ మాట్లాడుతూ క్షయ వ్యాధి రహిత సమాజ స్థాపన మన అందరి బాధ్యత అని అన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉంటే వ్యాధి నిర్ధారణలో పాటు ప్రభుత్వము మందులను అందజేస్తుందని అన్నారు. వ్యాధి నిరోధక శక్తిని ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దానమ్మ, ఆశా వర్కర్లు, వెలుగు వివోఏలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

నాకు న్యాయం చేయండి మహాప్రభో..

▶ అధికారుల వేధింపుల నుండి రక్షించండి..
▶ స్పందనలో ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : నంద్యాల జిల్లా హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన కె.ప్రకాష్ అనే వ్యక్తి నాకు న్యాయం చేయండి మహాప్రభో..... అంటూ అలాగే అధికారుల వేధింపుల నుండి రక్షించి కాపాడాలని విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులు అందజేసిన సమాచార హక్కు చట్టం 2005ప్రకారం(8223/2021) నెంబర్ లో పట్టణానికి చెందిన గండ.వెంకటసుబ్బారెడ్డి యొక్క రిజిస్టర్ డాక్యుమెంట్‌లో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ లేకున్నా దొంగ సర్టిఫికెట్లతో డాక్యుమెంట్‌లు సృష్టిస్తున్నారని ఆయన అన్నారు. కాగా నంద్యాలలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో సర్వే నం.2320/2లో గేదెలు,కోళ్లు, బర్రెలను పోషించుకుంటూ కుటుంబ జీవన విధానం గడుపుతున్నానన్నారు. కానీ గండా. వెంకటసుబ్బారెడ్డి రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలసి, సిఆర్.పి.సి 145 (1) నోటీసులు అంద జేయడం బాధాకరంగా ఉందన్నారు. అయితే నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయం వారు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం (8223/2021) గండ. వెంకట సుబ్బారెడ్డి రిజిస్టర్ డాక్యుమెంట్‌లో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ లేదని అలాగే నకిలీ దాన సెటిల్మెంట్ 100 రూపాయల నాన్ జుడిషియల్ స్టాంప్ చెల్లదు అని.. ఆర్‌టిఐ యాక్ట్ 2005 చట్ట ప్రకారం నం.ఎస్ఆర్ఓ /1313/ఆర్‌టిఐ/2023 ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని నంద్యాల జిల్లా ఎస్పి రఘువీరా రెడ్డికి గత రెండు వారాల క్రితం స్పందనలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకు ఫలితం శూన్యమన్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో ఉన్న నన్ను, రెవిన్యూ, పోలీస్ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని అందువల్ల వారి బాధల నుండి రక్షించాలన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని పత్రికా ముఖంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆర్టిఐ యాక్ట్ ప్రకారం బాధితునికి న్యాయం జరుగు తుందా..... లేదా అధికారుల పంతం నెగ్గుతుందా... వేచి చూడాలని కాలనీ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

సకాలంలో పన్నులు చెల్లించండి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని అయా గ్రామాలలో గల గృహ వ్యాపార కేంద్రాల యజమానులు సకాలంలో పన్నులు చెల్లించి గ్రామపంచాయతీల రెవెన్యూ ఆదాయానికి సహకరించాలని ఈఓపిఆర్డి సాల్మన్ రాజ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని యర్రగుంట్ల , శిరివెళ్ల, గోవిందపల్లె గ్రామాలలో బుధవారం వరకు వసూలు చేసిన హౌస్ టాక్స్‌ల వివరాలను ఆయా గ్రామ పంచాయతీల బిల్ కలెక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మార్చి నెల చివరి నాటికి హౌస్ టాక్స్ వసూలు వేగవంతం చేయాలని ఆదేశించారు. గృహ మరియు వ్యాపార కేంద్రాల యజమానులు సైతం సకాలంలో పన్నులు చెల్లించేందుకు ముందుకు వస్తున్నారని ఆయన తెలియ జేశారు. మార్చి నెలాఖరులోపు 100% వసూలు చేసేందుకు కృషి చేయాలని ఆయా గ్రామ పంచాయతీ ఈఓలు వెంకటేశ్వర్లు, మనోహర్ మరియు సీనియర్ అసిస్టెంట్ సుబ్రమణ్యం లకు సూచించారు. శిరివెళ్ల మేజర్ పంచాయతీ తో పాటు యర్రగుంట్ల గ్రామంలో సైతం పారిశుద్ధ్య పనులు నిరంతరాయంగా ప్రతి రోజు కొనసాగుతున్నాయని, పరిసరాల పరిశుభ్రతకు గ్రామపంచాయతీ ప్రజలు సహకరించాలని ఈఓపిఆర్డి సాల్మన్ రాజ్ తెలియజేశారు.

వివాదాస్పదంగా మారిన స్థల సమస్య

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలోని రాజవీధిలో రావి మాను కట్ట వద్ద గల రస్తా స్థల సమస్య ఆక్రమణలతో వివాదస్పదంగా మారింది. గ్రామ పంచాయతీ బోర్డు వద్ద వీధి 6వార్డు అసైన్మెంట్ నెంబర్ 766 స్థలంలో ఉత్తరము న రస్తా ఉంది. ఈ రస్తాలో గతంలో ఎద్దుల బండ్లు కూడా వెళ్ళేవని స్థానిక ప్రజలు చెప్పారు. ఇపుడు చుట్టు ప్రక్కల ఇళ్ల వారు ముందుకు వచ్చి రస్తాను ఆక్రమించుకోవడం వల్ల రస్తా మూసుకుని పోయింది. ఆ దారిని పూర్తిగా మూసివేసి ఒక వ్యక్తి గోడ కట్టుటకు ప్రయత్నం చేయగా, అది వివాదాస్పదంగా మారింది. స్థానికులు గ్రామ పంచా యతీ కార్యదర్శికి, పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ విషయం పై కార్యదర్శి హరిలీలను వివరణ అడగగా ఆ రస్తాకు సంబంధించి డాక్యుమెంట్లు, రికార్డులు పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలోని ఇంటర్ పరీక్షలు జరుగుతున్న నేపద్యంలో పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజి, న్యూక్లియస్, నేషనల్, రావూస్, నారాయణ జూనియర్ కాలేజి మొదలగు ఇంటర్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సామూన్, ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదికారులు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపెరింటెండెంట్లకు పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రంలో మొబైల్ ఫోన్ లను అనుమతిం చరాదని, పరీక్షా కేంద్రాల దగ్గరలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు మూయిం చాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో బయట వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు తిరగకుండా చూడాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్ధవంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జిల్లా వ్యాప్తంగా 51 ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ నిక్కచ్చిగా అమలు చేస్తున్నామని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేశామని, పరీక్షలు జరుగు సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు నిరంతరం తిరుగుతూ ఉంటాయని, ప్రశ్నపత్రాల తరలింపు, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో అనుమానిత వ్యక్తులు ఉన్నట్లు తెలిస్తే వెంటనే అదుపులోకి తీసుకుంటామన్నారు. ఈ కార్యాక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు నంద్యాల టౌన్ డిఎస్పి మహేశ్వర్ రెడ్డి, 2టౌన్ సిఐ ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ హరినాథ్ రెడ్డి, ఆర్ఎస్ఐ వీరన్న పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో పంట నమోదు జాబితా

విశాలాంధ్ర - అవుకు : అవుకు మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాద రావు ఆధ్వర్యంలో మండలంలోని అన్నవరం సచివాలయం 2లో గ్రామ సభలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో రబీ సీజన్లో ఆన్లైన్ లో నమోదు చేసిన పంటల వివరాల యొక్క జాబితాను మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగినదని, జాబితాలోని రైతుల వివరాలన్నీటిని గ్రామ సభలు ద్వారా రైతులకు చదివి వినిపించారు.కావున మండలంలోని రైతులు వారి పరిధిలోని రైతు భరోసా కేంద్రాలను సందర్శించి వారు సాగు చేసిన పంట వివరాలను పరిశీలించి ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయ సహాయకుల దృష్టికి తీసుకువెళ్లా లని తెలియజేశారు. వ్యవసాయ సహాయకులు ప్రవీణ్ కుమార్, సింధియా,గ్రామ రైతులు పాల్గొన్నారు.

అర్హులు సదరన్ క్యాంపును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : అర్హులు సదరన్ క్యాంపును వినియోగించు కోవాలని సదరన్ క్యాంప్ నిర్వాహకులు ఆర్థోపెడిక్ డాక్టర్ సయ్యద్ గౌస్ అహ్మద్ పీర్ అన్నారు. డోన్ ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రతి బుధవారం సదరన్ క్యాంప్ నిర్వహిస్తున్నామని ఈ సదరన్ క్యాంపుకు ప్రతివారం 14 నుండి 15 కేసులు వస్తుంటాయని తెలిపారు. ప్రస్తుతం వచ్చిన కేసులనే కాకుండ పెండింగ్ కేసులను కూడా పరిశీస్తామన్నారు.డోన్ నుండే కాకుండా పరిసర ప్రాంతాలైన ప్యాపిలి, జలదుర్గం, వెల్దుర్తి, పత్తికొండ, ఆలూరు,ఆదోని, అనంతపురం జిల్లాల నుండి కూడా సదరన్ క్యాంప్ కు వస్తుంటారని డాక్టర్ గౌస్ అహ్మద్ పీర్ తెలిపారు.

307 గృహాలు పూర్తి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండలంలో 11 గ్రామ సచివాలయాల పరిధిలో 307 గృహాలు నిర్మాణాలు పూర్తయినట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, హౌసింగ్ ఏఈ నాగ రాజులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణం పనులు వేగవంతంపై ఉన్నతాధికారుల నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్మాణాలు పూర్తయిన గ్రామాలలో ఉగాది పండుగ రోజున గృహప్రవేశాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మండలానికి 962 గృహాలు మంజూరు కాగా బేస్ మట్టం లెవెల్ లో 538 గృహాలు, ఆర్సి లెవెల్ లో 16 గృహాల్లో నిర్మాణాలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని వాసవి జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు బుధవారం తెలుగు,సంస్కృతం పరీక్షలకు 321గాను 294మంది విద్యార్థులు హాజరు కాగా 27 మంది గైర్హాజరు అయ్యారని పరీక్షల చీఫ్ రమణాకుమారి, డిపార్ట్మెంటల్ అధికారి రామ్మోహన్,ప్రిన్సిపల్ శివరామిరెడ్డిలు తెలియ చేశారు. ఈ పరీక్షా కేంద్రాన్ని ఆళ్ళగడ్డ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు.పరీక్ష కేంద్రం పరధిలో 144 సెక్షన్ అమలు చేసి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని సిఐ తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ రమణయ్య,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రారంభమయ్యాయి. జూనియర్ కాలేజ్ నందు మొత్తం ప్రథమ సంవత్సరం విద్యార్థులు 408గాను 392 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయడం జరిగిందని 11మంది పరీక్ష రాయలేదన్నారు. అదేవిధంగా నంది జూనియర్ కాలేజ్ నందు మొత్తం 259విద్యార్థులకు గాను 243మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. 16గురు విద్యార్థులు హాజరు కాలేదన్నారు. విజ్ఞాన్ కాలేజ్ నందు మొత్తం 316మంది గాను 306 గురు పరీక్ష వ్రాశారన్నారు.బసిరెడ్డి కాలేజీలో మొత్తం 173విద్యార్థుల గాను 161 మంది విద్యార్థులు పరీక్ష వ్రాశారన్నారు. 12గురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదనారు. పరీక్ష కేంద్రం వద్ద నందికొట్కూరు అర్బన్ సీఐ విజయ భాస్కర్ 144 సెక్షన్ పోలీసులతో ఏర్పాటు చేశారు.

ఈ క్రాపింగ్ పై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - పాములపాడు : ప్రతి రైతు తమ కులాన్ని ఈక్రాఫ్‌గా నమోదు చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయులు తెలిపారు. మండల పరిధిలోని మిట్ట కందాల, మధుర గ్రామాల్లో ఈ క్రాపుపై మండల వ్యవ సాయ అధికారి పనిశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రైతుల తో గ్రామసభ ఏర్పాటు చేశారు. వ్యవసాయ సహాయక సంచాలకులు ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ 22,23 సంవత్సరం రబీ పంటగాను రైతులు పంట నమోదు చేసుకోవాలనీ అంతకుముందు పంట నమోదు చేసుకున్న రైతుల వివరాలు రైతు భరోసా నందు అతికించారు. గ్రామ వియేఏ షబ్బీర్ భాష, వీహెచ్ఏ ప్రియాంక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఒంటిపూట బడులపై స్పష్టత ఇవ్వాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఒంటిపూటబడులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఎస్టియు నాయకులు డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా ఎస్టీయు కార్యాలయం నందు జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు అజాంబేగ్, ప్రధాన కార్యదర్శి మౌలాలి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి విద్యా సంవత్సరం మార్చి 15 నుండి ఒంటి పూట బడులు నిర్వహించేవారు. కానీ ఈ విద్యా సంవత్సరం మార్చి 15వ తేదీ దాటిన ప్రభుత్వం నుండి ఒంటిపూట బడులు ఎప్పటి నుంచి నిర్వహిస్తారో ప్రకటించలేదని, పైగా ఈ వేసవిలో వడ గాల్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని కేంద్ర విపత్తుల నిర్వహణ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరిస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు సామాజిక మాధ్యమాలలో ప్రచారం జరుగుతుందన్నారు. కనుక విద్యాశాఖ అధికారులు వేసవి వడగాల్పుల తీవ్రత దృష్ట్యా పాఠశాలల సమయ వేళల్లో మార్పులు చేయాల్సిందిగా ఎస్టీయూ నంద్యాల జిల్లా శాఖ పక్షాన కొరడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షుడు ఎస్.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఈవి. గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు సుంకన్న, నాగేశ్వర్ నాయక్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని బత్తులూరు గ్రామంలో త్రాగునీటి సమస్య తీర్చి తన ఔనత్యాన్ని చాటుకున్నారు. భూమా కిషోర్ రెడ్డి. బత్తులూరు గ్రామ ప్రజలు గ్రామంలో త్రాగునీటి సమస్య ఉందని భూమా కిషోర్‌రెడ్డి దృష్టికి తీసుకొనివెళ్లగా అందుకు వెంటనే స్పందిం చిన భూమా కిషోర్ రెడ్డి వారి దాహార్తిని తీర్చేందుకు గ్రామంలో బోరు వేయించి త్రాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. గ్రామ ప్రజలుభూమాకిషోర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పరీక్ష కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - పాములపాడు : మండల కేంద్రమైన పాములపాడులోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు మొత్తం 113నంది ఉండగా మొదటి లాంగ్వేజ్ తెలుగు పరీక్షకు 109మంది విద్యార్థులు హాజరైనట్లు నలుగురు గైర్హాజర్ అయినట్లు ఎగ్జామ్ చీఫ్ నాగ రవీంద్రుడు, డిపార్ట్మెంటల్ అధికారి రామలింగయ్యలు తెలిపారు. మొదటి రోజు పరీక్ష కేంద్రాన్ని ఆత్మకూరు డిఎస్పి శృతి పాములపాడు తాసిల్దార్ రత్న రాధిక పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని కాపింగ్ కు, అవకతవకలకు తావు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎస్సై అశోక్ మాట్లాడుతూఎగ్జామ్ కేంద్రం వద్ద ఎలాంటి సంఘటన చోటు చేసుకోకుం డా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

చల్లా శ్రీలక్ష్మి చొరవతో బస్సు సౌకర్యం ఏర్పాటు

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని శివవరం, చెన్నంపల్లి గ్రామాల కు దాదాపు నాలుగు సంవత్సరాల తర్వాత కోవెలకుంట్ల నుండి ముదిగేడు,వసంతాపురం మీదుగా శివవరం, చెన్నంపల్లి గ్రామాలకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు అవుకు మండల జడ్పిటిసి సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి తెలిపారు. బుధవారం విలేకరులతో చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఆ గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామన్న విషయాన్ని చల్లా శ్రీలక్ష్మి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడి,ఆ గ్రామస్తుల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన అధికారులు వెంటనే బస్సు సౌకర్యాన్ని కల్పించారు. బుధవారం ఆ గ్రామాలకు బస్సు రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.దీంతో ఆ గ్రామాల ప్రజలు చల్లా శ్రీలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామాల్లోని సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని చల్లా శ్రీలక్ష్మి వెల్లడించారు.

బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర - శిరివెళ్ల : భాల్య వివాహాలు చేయడం,చట్టరీత్య తీవ్ర నేరమని తహసీల్దార్ షేక్ మొహిద్దిన్ తెలియ జేశారు. బాల్య వివాహానికి సిద్ధమవుతున్న ఒక కుటుంబాన్ని శిరివెళ్ల పోలీసులు అదుపులోకి తీసుకుని బుధవారం తహశీల్దార్ ముందు హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతకాలపు రోజుల్లో కొన్ని ఉద్దేశ్యాలతో బాల్య వివాహాలు జరిపేవారన్నారు. కాలగమనంలో కలిసి పోయిన అనారోగ్య కర వాతావరణం, ప్రతి భంధకాలను నిరోధించేందుకు బాల్య వివాహాల నిరోధక చట్టం తీసుకొచ్చారన్నారు. 18 సంవత్సరాలలోపు బాలికలకు,21 ఏళ్ల లోపు బాలురుకు వివాహం చేయకూడదన్నారు. బాల్య వివాహాలు జరిపితే విచారణ జరిపి బాధ్యులపై కటిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు..

ఇంధన ధరలు తగ్గించి, ఈ-చలనాలు రద్దు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని ఆటో కార్మికులకు శాపంగా మారిన ఈ చలానాలు రద్దు చేయాలని జీవో నెంబర్ 21రద్దు చేయాలని ఆటో కార్మికుల కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. బుధవారం కర్నూల్ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమా ల్లో ఆటో వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఆర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన ధర్నా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్య దర్శి ఎస్ మునెప్ప ఏఐటిఎయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్,ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ పాల్గొనడం జరిగింది జిల్లా కార్యదర్శి ఎస్ మునియప్ప మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు వలన ఆటో కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే గ్రీన్ టాక్స్ మరియు ఈ చలానా పేరుతో ఆటో కార్మికులకు పోలీసుల వల్ల నెలలో రెండు మూడుసార్లు ఫైన్లు వేయడం వలన ఆటో కార్మికులకు ఆదాయం అంత ఫైన్లుకే కట్టడానికి సరి పోతుందని అందుకే పెంచిన ఈ చలానాలు రద్దు చేయాలని పోలీసులు వేధింపులను ఆపాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకీ ఆటో కార్మికులను ఎక్కడపడితే అక్కడ పోలీసులు ఆపి ఫైనాన్స్ ఆఫీసు లోగా మారిన పోలీస్ ట్రాఫిక్ పోలీసులు ఉదయం నుండి సాయంత్రంలోపు పోలీస్ వారికి టార్గెట్ అయిపోయిన తర్వాతే ఇంటికి వెళ్లాల్సి వచ్చిందని పోలీసు వారు ఆటో వాళ్ళని టార్గెట్ చేసి ఫైన్ కడతావా లేక ఆటో స్టేషన్లో పెడతావా అని వారు ఆటో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారన్నారు కావున ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభు త్వం కృషి చేయాలని లేని ఎడల భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర అధ్యక్షులు బి.వెంకటేష్ డిప్యూటీ కార్యదర్శి ఆర్ రామాంజనేయులు ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు గణేష్, రాము, ఈశ్వర్‌రెడ్డి, నాగరాజ్, జయరాంరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు తొలగింపు

విశాలాంధ్ర - కృష్ణగిరి : బిటీ రోడ్డుకు ఇరువైపులా ప్రమాదా లకు పొంచి ఉన్న ముళ్ళ కంపచెట్లు తొలగిస్తున్నట్లు వైఎస్ఆర్సీపి మండల యూత్ కన్వీనర్ లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కంబాలపాడు సిహెచ్ ఎర్రబడి బీటీ రోడ్డు కంపచెట్లు తొలగింపు పై లక్ష్మీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ పత్తికొండ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి ఎంపీపీ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో బిటి రోడ్డు ముండ్ల కంపచెట్లను తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు. గత కొంత కాలంగా ప్రమాదాలకు నిలయమై ఉన్న కంపచెట్లు రోడ్డుకి అడ్డంగా వచ్చాయన్నారు. దీంతో తరచుగా ప్రమా దాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన తెలిపారు. సొంత ఖర్చులతో కొక్లైన్ ద్వారా 7కిలోమీటర్ల మేర ఉన్న కంపచెట్లు తొలగిస్తున్నా మన్నారు. సిహెచ్ ఎర్రగుడి గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారంతో ఎల్లప్పుడు ముందుంటా మని అన్నారు. 100 రూపాయలు ఖర్చు పెట్టాలంటే ఆలోచన వస్తుంది దయా గుణంతో రోడ్ల శాఖకు సంబంధిం చిన అధికారులు పట్టించుకోకపోయినా సొంత ఖర్చులతో ముళ్ళ కంప చెట్లను తొలగించడం ఎంతో సంతోషంగా ఉందని కంబలపాడు, పెనుమాడ, సిహెచ్ ఎర్రగుడి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - ఆస్పరి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్ష కేంద్రానికి అరగంటకు ముందే గ్రామీణ విద్యార్థులు తమ తల్లిదండ్రులతో చేరుకున్నారు. జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రంలో 242 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 230 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, 12మంది విద్యార్థులు పరీక్షలు రాయలేదని పరీక్ష కేంద్రం నిర్వహణ అధికారి లక్ష్మీనంసింహ తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహించారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ తోపాటు పోలీసులను ఏర్పాటు చేశారు.

హొళగుంద : ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బుధవారం మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయని పరీక్షల నిర్వహణ అధికారి పి.శశికుమార్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 220మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 214మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా మిగిలిన 6మంది గైరాజర య్యారని అన్నారు. పరీక్షలో ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా ఉండ దానికి ఎస్ఐ అబ్దుల్‌జహీర్ పోలీసులు పెద్దన్న,జనార్ధన్ గట్టి పోలీస్ బందో బస్తు నిర్వహించారు. పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లను నిర్వహించారు. డిపార్టెంటల్ అధికారిగా సంజన విధులు నిర్వహించారు. కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాలలో 20మంది విద్యార్థులకు గాను 19మంది హాజరయ్యారని పెద్ద హ్యాట చెందిన మల్లేశ్వరి మాత్రం పరీక్షలకు హాజరు కాలేదని పాఠశాల ఇన్చార్జ్ అధికారి హుసేన్ బీ తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

టీడీపీ సీనియర్ కార్యకర్త మృతి

విశాలాంధ్ర - కర్నూలు : పాణ్యం నియోజవర్గ పరిధిలోని కల్లూరు 33వ వార్డుకు చెందిన గౌరు కుటుంబ అభిమాని, తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కురువ నడిపి ఎల్లప్ప ఆకస్మికంగా బుధవారం మృతి చెందడముతో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకట రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి ఆయన పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

కొంతమయ్య తాత సర్కిల్ బోర్డు ప్రారంభం

విశాలాంధ్ర - హొళగుంద : పశువుల ఆసుపత్రి పక్కన ఉన్న ఒకటవ రోడ్డు వద్ద కొంతమంది తాత సర్కుల్ బోర్డును సర్పంచ్ రంగమ్మ తనయుడు వంపపతి మండల వ్యవసాయ సమితి సభ్యుడు కుమారస్వామి పాఠశాల కమిటీ చైర్మన్ ఆంజనేయ వైకాపా నాయకుడు మల్లయ్య పూజారి దుర్గప్ప ప్రారంభించారు. కొంతమయ్య తాత వంశికుడు పూజారి దుర్గాప్ప మాట్లాడుతూ ప్రజలు భక్తులు తాత దర్శనం కోసం రస్తా తెలియక తీవ్ర ఇబ్బంది పడే వారిని అందుకోసం కొంతమయ్య సర్కిల్ బోర్డు ఏర్పాటు చేశామమన్నారు. భక్తుల రాకపోకలకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. కొత్త బోర్డుకు పూజలు చేశారు బోర్డు వల్ల ప్రజలకు భక్తులకు అనేక ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. బోర్డు ఏర్పాటుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

మహారాజ శ్రీ మార్కాపురం
6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
M.V.O.P No: 8/2019
చిరుగురి ఏసు @ ఏసన్న ...పిటీషనర్
VS
తెలుగు రాముడు వగైరాలు ...రెస్పాండెంట్స్
నోటీసు
R2) K.R. వరప్రసాద్ రెడ్డి,S/O అనిల్‌రెడ్డి,
H.NO. 44-98, ప్లాట్ నెం.103,
ప్రకాశ్ నగర్, స్వప్నలోక అపార్ట్ మెంట్స్,
కర్నూలు,
పై నెంబరు MVOPలో పిటిషనర్ మీకు ఎన్ని పర్యాయులు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, సదరు శ్రీ కోర్టు నీకు పై నెంబరు MVOPలో నోటీసు జారీ చేయు నిమిత్తం పేపర్ ప్రకటన ద్వారా ఉత్తర్వు జారీచేసి యున్నందున, పై నెంబరు MVOPలో నీకు అక్షేపణలు ఉన్న యెడల తేదీ : 06-04-2023 న ఉదయం 10.30 గం॥లకు, స్వయముగా కానీ, వకీలు గారి ద్వారా కానీ పై కోర్టులో హాజరై నీ అక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల నీ పరోక్ష మందు విచారించి తీర్మాణము చేయుదరని తెలియజేయడమైనది
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఇట్లు,
దొండపాటి గాంధీ రెడ్డి
BA.,LLB
న్యాయవాది, మార్కాపురం

రాయలసీమ జిల్లాల సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు : అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యం లో ఈనెల 20వ తేదీన స్థానిక సిఆర్ భవన్‌లో నిరుద్యోగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు యువజనుల కర్తవ్యం అనే అంశంపై రాయలసీమ జిల్లాల సదస్సు ఈనెల 20వ తేదీ సోమవారం నాడు సిఆర్ భవన్‌లో నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తిరుమలై రామన్, మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పరుచూరి రాజేంద్రబాబు, నక్కీ లెనిన్ బాబులు పాల్గొంటున్నారని కావున ఈ సదస్సులో అధిక సంఖ్యలో జిల్లా యువ కులు నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, కారుమంచి పిలుపునిచ్చారు. బుధవారం నాడు స్థానిక సిఆర్ భవన్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోన వైసిపి ప్రభుత్వాలు నిరుద్యోగుల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటున్నారని కేంద్రంలో బిజెపి తామ అధికారం లోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలు చెప్పి తీరా అధికారం చేపట్టిన ఎనిమిది సంవత్సరాల గడుస్తూ ఉన్న ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలను ఉడగొట్టి నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం జాబు రావాలంటే బాబు పోవాలని నినాదం వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మాట తప్పను మడమ తిప్పనని చెప్పి తీరా అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా పోస్టులు భర్తీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ రాజధాని మార్పుల పేరుతో కాల యాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని వెనుకబడిన రాయలసీమ జిల్లాల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదని కావున దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం సమర శంఖం పూరించడానికి 20వ తేదీన కర్నూల్‌లో జరిగే రాయలసీమ జిల్లాల సదస్సు నాంది కానుంది. కావున ఈ సదస్సుకు జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాల నుండి కూడా అధిక సంఖ్యలో ఏఐవైఎఫ్ నాయకులు కార్యకర్తలు నిరుద్యోగులు పాల్గొంటున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న, నగర నాయకులు రాము, సాయి ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

టోపీలు పంపిణీ

విశాలాంధ్ర - కర్నూలు : వేసవిలో ప్రజలు ఇబ్బందులు పడకుండా కర్నూలు నగరంలోని ప్రకాశ్ నగర్లో షేర్ షా సూరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వాహకులు టోపీలు పంపిణీ చేశారు. బుధవారం 48వ వార్డు మెయిన్ రోడ్డులో వాహన దారులు, హమామీలకు టోపీలు అందజేశారు. అనంతరం ట్రస్టు చైర్మన్, టిడిపి నేత మన్సూల్ ఆలీఖాన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎండ వేడిమి పెరిగిపోతూనే ఉందన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తప్పకుండా పాటించాలని సూచించారు. తమ ట్రస్టు ఆధ్వర్యంలో టోపీలు పంపిణీ చేస్తున్నామన్నారు. పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయాలన్న ఉద్దేశంతోనే ట్రస్టు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. టోపీలు ఇవ్వడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుమలత, భాస్కర్, సద్దాం, రఫి, తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - పత్తికొండ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలకు 2023-24విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు ప్రిన్సిపాల్ బి.ఉమాకుమారి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతికి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంకు అప్లై చేసుకునేం దుకు అర్హులన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 24న చివరి తేదీ అన్నారు.

వార్డులను పరిశీలించిన వైద్యశాల పర్యవేక్షకులు

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పలు విభాగాలైన పేయింగ్ బ్లాక్, సూపర్ స్పెషాలిటీ, ఆర్థో, ఎంఎస్ 5, ప్లాస్టిక్ సర్జరీ, క్యాజువాలిటీ, మొదలగు విభాగాలను కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్5, ప్లాస్టిక్ సర్జరీ విభాగాలలో బయో మెడికల్ వేస్టేజ్ డబ్బాలను పరిశీలించి,అనంతరం అక్క దున్న నర్సింగ్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సింగ్ సిబ్బంది ప్రతి విభాగాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ డైలీ శానిటేషన్ సిబ్బందితో శానిటేషన్ పనులు చేయించుకోవాలని సిబ్బందికి తెలియజేశారు. ఆసుపత్రిలో బయో మెడికల్ వేస్టేజ్ గురించి నర్సింగ్ సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. పసుపు, ఎరుపు, తెలుపు, నీలం రంగు డబ్బాల్లో వేస్టేజీనీ నిల్వ చేయాలి అని నర్సింగ్ సిబ్బందికి ఆదేశించారు. ఈ ప్రక్రియ అంతా క్షేత్రస్థాయిలో జరగాలని సిబ్బందికి తెలియజేశారు.అనిస్తీసియా విభాగంలో రౌండ్స్ నిర్వహించి అనంతరం అక్కడన్న విభాగధి పతితో మాట్లాడి అక్కడ ఉన్న కొన్ని సమస్యలు గురించి వివరించారు. సమస్యలను సానుకూలంగా స్పందించారు.అనిస్తీసియా డాక్టర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ మరియు పీజీస్, టెక్నీషియన్స్ వారి డ్యూటీస్ గురించి ఆరా తీశారు అనంతరం వారికి ప్రతి విభాగా ల్లో డ్యూటీ రోస్టర్ వేసి డ్యూటీ చేసే విధంగా బాధ్యత తీసుకోవాలని అనస్తీసియా హెచ్ఓ డికి ఆదేశించారు. ఆసుపత్రి సిబ్బంది డాక్టర్స్,టెక్నీషియన్స్, డ్రెస్ కోడ్, ఐడికార్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు ధరించాలన్నారు.ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న న్యూ ఓపి బ్లాక్ పనులను పరిశీలించారు. అత్యవసర విభాగంలో రౌండ్స్ నిర్వహించి అనంతరం అక్కడ ఉన్న వైద్యులతో మాట్లాడి ఎమర్జెన్సీ కిట్, సదుపాయాల గురించి ఆరా తీశారు. హాస్పిటల్కు వచ్చిన రోగులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని వైద్యులకు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి డా.ప్రభాకర రెడ్డి, ఆసుపత్రి సిఎస్ఆర్ఎమ్ఓ డా.వెంకటేశ్వర రావు, ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్శివ బాల నగాంజన్, డా.కిరణ్‌కుమార్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భవదినోత్సవం

విశాలాంధ్ర - మద్దికేర రూరల్ : మద్దికేర గ్రామంలో జనసేన పార్టీ 10వ ఆవిర్భవదినోత్సవం వేడుకలను మంగళవారం నాడు ఘనంగా చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులుగద్దల రాజు మరియు మనోజ్ కుమార్ మాట్లాడుతూ 2024 లో జరిగేటువంటి ఎలక్షన్లో పవన్ కళ్యాణ్ గారిని సీఎంగా చూడడమే మా లక్ష్యం అని తెలిపారు, ఇప్పటివరకు చేసిన ప్రజా పోరాట యాత్రలో ప్రజలకు ఉన్న సమస్యలో రోడ్ల కోసం సమస్యలు తీర్చడానికి ఎంతో కష్టపడ్డారని తెలిపారు. మండలం లో జరిగినటువంటి లోకల్ ఎలక్షన్ సర్పంచ్ ఎలక్షన్లలో పోటీ చేసి జనసేన ప్రభావం ఏంటో నిరూపించుకున్నారు. ఇకమీదట ప్రజ సేవ చేస్తూ ప్రజల కోసం పోరాడుతామని అన్నారు. నియోజకవర్గంలోనూ మండలంలోనూ ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోజ్‌కుమార్,నరేష్, గద్దలరాజు, అజయ్‌కుమార్, అశోక్ కుమార్ అవినాష్, ప్రభాకర్ యాదవ్, శ్రీనివాసులు, ఆదినారాయణ, ప్రభాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అంబరానంటిన మారెమ్మ దేవర

విశాలాంధ్ర - దేవనకొండ : కొలిచేవారి కొంగు బంగారంగా, తమ ఆడపడచుకు చీరసారె నైవైద్యంతో చల్లగా చుడమ్మ మారెమ్మవ్వ అంటూ గద్దెరాళ్ళ దేవర సంబరం అంబరానంటేలా బుధవారం వైభవంగా జరిగింది. లక్షలాది భక్తాదుల నడుమ తమ కోర్కెలు తీర్చే మారెమ్మ దేవర ఉత్సవాలకు మహారాష్ట్ర ,కర్ణాటక,తెలంగాణ,తదితర ప్రాంతాల నుండి వచ్చి తమ మొక్కు బడులు చెల్లించుకున్నారు.మంగళవారం మొదలైన ఉత్సవాలు బుధవారం తెల్లివారుఝూము నుండి భక్తులు లక్షలాదిగా తరలివచ్చి అమ్మవారికి నైవైద్యం సమర్పించి ,మొక్కుబడి చెల్లించుకున్నారు.దేవరలో పల్లెదొడ్డి బోణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పల్లెదొడ్డి గ్రామంలో ప్రతి గడప నుండి తమ ఆడపడచు మారెమ్మవ్వకు నైవైద్యం సమర్పించేందుకు బోణాలతో పెద్దఎత్తున గ్రామం మొత్తం సాయంత్రం వేళ తరలివచ్చేట్టప్పుడు భక్తాధులు హార్షద్యానల నడుమ భక్తదుల మనసు పులకించిపోతుంది.బోణాలు తరలివచ్చే సమయంలో అమ్మవారు గద్దెరాయి పై ఉండి చుస్తుంటుందని భక్తాదుల నమ్మకం. దేవర ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంలో పోలీసులది కీలక పాత్ర వహించారు.కొంతమంది పోలీసులు నిక్కచ్చింగా విధుల నిర్వహిస్తే,మరికొంత భక్తాదులపై తమ జూలుం చుపించి కనీసం మానవత్వం మరచి ప్రవర్తించారు. దేవరగట్టు చైర్మెన్ గుమ్మనూరు శ్రీనివాసులు ,కోట్ల రాఘవేంద్రరెడ్డి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ కార్యనిర్వహాణాధికారి చంద్రశేకర్ రెడ్డి తమ సిబ్బంది ,పోలీసుల దేవర ఉత్తవాల ప్రశాంతతకు పాటుపడ్డారు.

పొలం హద్దు రాళ్ళను పాతడం పూర్తి చేయండి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : వైయస్సార్ జగనన్న శాశ్వత భుహక్కు, భూ రక్ష రిసర్వే పూర్తి చేసుకున్న గ్రామాలకు పొలం హద్దురాళ్ళు పాతడం త్వరతిగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఎమ్మిగ నూరు మండలం బనవాసి గ్రామన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. .డివిజన్లో ఇప్పటి వరకు 58 గ్రామాలు రీ సర్వే పూర్తి చేశామన్నారు. పూర్తిచేసిన గ్రామాలకు పొలం సరిహద్దు రాళ్ళను పాతడం యుద్ధ ప్రాతిపదిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్లు వేణు సూర్య, శ్రీనివాసులు మండల సర్వేయర్లు అశోక్, రమణ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో సీనియర్ అసిస్టెంట్

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్ మహబూబ్‌బాషా ఒక వ్యక్తివద్ద 3వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ శివనారాయణ స్వామి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న సంఘటన బుధవారం కర్నూలు నగరంలో చోటు చేసుకుంది. ఏసీబీ అధి కారుల కథనం మేరకు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మన్సూర్ భాష ఎడ్యుకేషన్ సొసైటీ రిజిస్ట్రేషన్ విషయంలో మహబూబ్‌బాష 3వేల రూపాయలు లంచం అడిగాడు దీంతో మన్సూర్‌బాష ఏసీబీ అధికారులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న ఏసీబీ డిఎస్పి శివనారాయణస్వామి రంగంలోకి దిగి మన్సూర్‌బాష నుండి సీనియర్ అసిస్టెంట్ మహబూబ్‌బాషా లంచం తీ సుకుంటుండగా పట్టుకుని కేసు నమోదు చేసి అరెస్టుచేశారు.

భూ సర్వేను పకడ్బందీగా నిర్వహించండి

విశాలాంధ్ర - మద్దికెర : మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని రైతుల భూములను పక్కాగా భూ సర్వేను నిర్వహించాలని ఇన్చార్జ్ తాసిల్దార్ నాగరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని తాసిల్దార్ కార్యాలయం నందు వీఆర్వోలతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూములను వారసత్వంగా వచ్చిన అమ్మకపు కొనుగోలు నిర్వహించినటువంటి వాటిని పకడ్బందీగా రికార్డులను తయారు చేసి రైతులకు అందించాలని సూచించారు.భూ రికార్డుల విషయంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో వీఆర్వోలు రంగస్వామి,పక్కిరప్ప తదితరులు పాల్గొన్నారు.

భోజనంలో మెనూ పాటించాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : విధ్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని మండల విద్యాధికారిణి సువర్ణ సునియం ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారిణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మద్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని వంట ఏజెన్సీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్ లక్ష్మన్న, సిఆర్పిలు లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి పట్ల అవగాహన

విశాలాంధ్ర - బనగానపల్లి : మండల పరిధిలోని మీరాపురం గ్రామంలో ఆరోగ్యమేళాలో బాగంగా క్షయవ్యాధి గురించి ప్రజలకి అవవాహన కలిపించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమములో బనగానపల్లె సబ్ యూనిట్ టీబి వైద్యాధికారి, టంగుటూరు డిసిహెచ్ శివశంకరుడు మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా జనసమూహాలు గుమ్మిగుడి ఉన్న చోట దగ్గుతున్నప్పుడు తుమ్మినపుడు తుంపర్ల ద్వార ఒకరినుంచీ ఒకరికి వ్యాపిస్తోంది కాబట్టి దగ్గినపుడు, తుమ్మినపుడు ముసుగు కాని టవల్ కాని అడ్డుపెట్టుకోవాలని, సాయంత్రం సమయంలో జ్వరం ఆకలి మందగించటం బరువు తగిపోవటం రాత్రిపూట చెమటలు పట్టటం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి నాగకుమారి,ఏఎన్ఎం విజయలక్ష్మి,టిబి సూపర్‌వైజర్ నరసింహ పంచాయత్ సెక్రటరీ ప్రకాశం,ఆశలు తదితరులు పాల్గొన్నారు.